ఈనెల 5న జగనన్న టిడ్కో గృహాలవద్ద నిరసన జయప్రదం చేయండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి
- లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి ప్రచారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : పేదల ఇంటి నిర్మాణానికి ఇస్తున్న రూ. 1.80 లక్షలు సరిపోదని, కనీసం రూ.5 లక్షలు ఇవ్వాలని, టి డ్కో గృహాల లబ్ధి దారులకు వెంటనే ఆ గృహాలు అందించాలని కోరుతూ ఈనెల 5న అనగా సోమవారం చేపడుతున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి లబ్ధి దారులకు కోరారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర పార్టీ పిలుపు లో బాగంగా రేపు చేపడుతున్న ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున లబ్దిదారులు పాల్గొనాలని ఆయన ఇంటింటి కి వెళ్లి ప్రచారంచేసి వారి సంతకాలను సేకరించారు. ఈ సందర్బంగా లబ్దిదారులు టిడ్కో గృహాలలో స్వంత ఇంటి కల నెరవేరుతుందని ఆశతో అప్పులు చేసి మరీ డబ్బులు కట్టామని, ఇప్పటి వరకూ ఆ ఇల్లు ఇవ్వక పోవటంతో ఒకవైపు అప్పులకు వడ్డీలు కడుతూ ఇంటికి అద్దెలు కడుతూ ఇబ్బందులు పడుతున్నామని లబ్దిదారులు వాపోయారు. ఈ సందర్బంగా శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ జగనన్న కాలనీలు టౌన్ కి దూరంగా ఇచ్చినా కూడా స్వంత ఇంటికల కోసం పేదలు అక్కడ నిర్మాణాలు చేపడుతున్నారని, ప్రభుత్వం నిర్మాణం కి ఇస్తున్న డబ్బులు పునాది వరకూ కూడా సరిపోవటం లేదని, కనీసం రూ.5 లక్షలు ఇస్తే ఇంటి పై కప్పు వేసుకుని జీవించే అవకాశం ఉంటుందన్నారు. ఆ కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాం లో నిర్మించిన టి డ్కో గృహాలు వద్ద ఇప్పటి వరకూ కనీస మౌలిక సదుపాయాలు కల్పించ లేదని, వెంటనే ఆ సదుపాయాలు కల్పించి వెంటనే లబ్దిదారులకు అందించాలన్నారు. ప్రభుత్వం దృష్టికి పేదల కష్టాలు తీసుకు వెళ్లేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఆ ఇళ్ళ సముదాయాలు వద్ద నిరసన చేపట్టి, మండల పరిధిలోని వారు తహశీల్దార్ కార్యాలయం లో, మున్సిపల్ పరిధి లోని లబ్ది దారులు మున్సిపల్ కమీషనర్ లకు వినతి పత్రాలు అందించాలని కోరారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా సీపీఐ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని, ఈ కార్యక్రమం జయప్రదం చేసేందుకు సీపీఐ శ్రేణులు విస్తృత ప్రచారం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు నిమ్మాడ కృష్ణమూర్తి, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు పట్టా ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-టెక్కలి : డిసెంబర్ 16 నుంచి 20 వరకు కేరళ రాష్ట్రంలోని ఆల్ పూజ లో జరుగు ఏఐటియుసి జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఏ.ఐ.టి.యు.సి. జిల్లా ముఖ్య సలహాదారు చిక్కాల గోవిందరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు కార్మికులను కోరారు. శనివారం టెక్కలి మండల కేంద్రంలో గల సివిల్ సప్లై గోడౌన్ వద్ద హమాలీ కార్మికులతో జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ కార్మికులకు పనిభద్రత కల్పించి, ఇ.ఎస్.ఐ., పి.ఎఫ్., తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సహజ మరణం పొందిన కార్మిక కుటుంబాలకు రూ.5 లక్షలు, ప్రమాద మరణం పొందిన కార్మిక కుటుంబాలకు రూ.10 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేటర్ కొమ్ముగాస్తు దేశ సంపద అయినటువంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నాడని, అలాగే 44 కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు కార్మిక కోడ్స్‌గా మార్చి కార్మిక హక్కుల కాలరాస్తున్నారని అన్నారు. దేశంలో లక్షలాది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించడంలో బిజెపి విఫలం చెందిందని వారు విమర్శించారు. జాతీయ ఆదా యంలో నూటికి 60 శాతం సంపద సృష్టిస్తున్నటు వంటి అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ భద్రత చట్టం అమలుచేయడం లోనూ, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో పనిచేస్తున్నటు వంటి స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం లోనూ బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అందుకే దేశంలో ఉన్నటు వంటి కార్మికవర్గ సమస్యల పరిష్కారం కొరకు బిజెపి అనుసరిస్తున్నటు వంటి ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా కేరళలో జరుగు జాతీయ మహాసభల్లో సుదీర్ఘమైన చర్చలు జరిపి భారత కార్మిక వర్గ హక్కుల రక్షణ కోసం భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందించు కోవడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ఉన్నటువంటి ఉద్యోగులు, కార్మికులు కష్టజీవులు ఏఐటీయూసీ జాతీయ మహా సభలకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పాల పోలారావు, ఎం.రాము, హమాలీ కార్మిక సంఘం నాయకులు టి.సింహాచలం, టి.లోకేశ్వరరావు, టి.మోహన్, ఎల్.గోపాల్, ఎల్.రామారావు, జి.జగ్గారావు, టి.సంతు, బి.కృష్ణ ఎం. వల్లయ్య, ఎన్.నాగరాజు, డి.భైరాగి, జీ.కూర్మారావు, ఏ.ఐ.వై.ఎఫ్.నాయకులు ప్రభుదేవ్ బెహరా తదితరులు పాల్గొన్నారు.

రూ.8 లక్షలతో అభివృద్ధి పనులను శంకుస్థాపన

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో పలు వీధుల్లో పోలాకి జెడ్పీటిసి, నియోజకవర్గ వైసిపి యువ నాయకులు, డా.ధర్మాన కృష్ణచైతన్య శనివారం అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా నాయుడువీధికి నూతనంగా రూ. 2లక్షలతో సిమ్మెంటు రహదారి నిర్మాణానికి, అలాగే రూ.4లక్షల వ్యయంతో మురికి కాలువల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం స్థానిక హడ్కో కాలనీలో రూ. 2.5లక్షల వ్యయంతో మురికి కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా డా.చైతన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గడప గడపకు మన ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఈ అభివృద్ధి పధకాలకు శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, ఆరంగి మురళీధర్, మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, కెసిహెచ్.బి.గుప్తా, తంగుడు జోగారావు, బగ్గు రమణయ్య, నేతింటి రాజేశ్వరరావు, బివిఎల్.శర్మ, పొట్నూరు సాయిప్రసాద్, సవర శైలజ, మరువాడ సుధారాణి, దండి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్ : ఈనెల 13,14 తారీకుల్లో జరగబోయే జోనల్ మీట్‌కు ఎంపికైన పాఠశాల విద్యార్థులకు ఎస్ఎంపురం పాఠశాల ప్రిన్సిపాల్ పి శ్రీనివాసరావు శనివారం అభినందనలు తెలిపారు. మండల స్థాయిలో శ్రీకాకుళం నగరంలో జరిగిన గ్రిగ్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన గురుకుల పాఠశాల సీనియర్ విభాగం విద్యార్థులు వాలీబాల్లో విన్నర్‌గా, కబడ్డీలో రన్నర్‌గా నిలిచారని వివరించారు. జూనియర్ విభాగంలో వాలీబాల్, కబాడ్డీ పోటీల్లో రన్నర్ గా నిలిచారన్నారు. ఈ విజయానికి కారణమైన వ్యాయామ ఉపాధ్యాయులు కామయ్యకి ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటి సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికై జనసేన పోరాడుతుంది : ఇన్‌చార్జి చైతన్య

విశాలాంధ్ర-మెళియాపుట్టి : స్థానికంగా ప్రజలు ఎన్నో సమస్య లతో ప్రతినిత్యం సతమతం అవుతున్నారని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ పోరాడుతుందని జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి గేదెల చైతన్య అన్నారు. ఆ పార్టీ జనవాణి-జన చైతన్యం కార్యక్రమ నిర్వహణలో భాగంగా మండలంలో గల జోడూరు పంచాయతీ పరిధిలో గల అర్చనాపురం గ్రామంలో శనివారం చైతన్య ఇంటింటికి వెళ్లి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు, యోగక్షేమాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా అర్చనాపురం గ్రామంలో స్థానికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి తమ జనసేన పార్టీ తరపున పోరాడి సమస్యలు పరిష్కారానికి తమవంతు మరింత కృషి చేయడం జరుగుతుందంటూనే రానున్న కాలంలో జరగబోయే ఎన్నికల ప్రక్రియలో జనసేన పార్టీకి పాతపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఎంపిక చేసే ప్రక్రియలో జనసేన పార్టీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈసందర్భంగా గేదేల చైతన్య ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు, శ్రీను, వాకాడ గణేష్, బేజ్జిపల్లి తేజేశ్వరరావు, సవర రామమూర్తి, జోడూరు యూత్ సభ్యులు, రాజాన మోహన్, రాకేష్, పిట్ట హరి, అచ్చినాపుర గ్రామ యూత్ సభ్యులు, జనసేన పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులున్నారు.

రూ.27 లక్షలతో మురికి కాలువల నిర్మాణం

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక బజారు వీధి నుండి తిరుమల వీధి వరకూ మురికి కాలువ నిర్మాణం పనులను మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు శనివారం పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి, ధర్మాన కృష్ణదాస్, పోలాకి జెడ్పీటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య బజారు వీధుల్లో వర్షం నీరు నిల్వ వుండిపోవటాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సుమారు రూ.27లక్షలు కాలువ నిర్మాణానికి మంజూరు చేయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి, వైశ్యరాజు కేశవ రాజు, కోఆప్షన్ మెంబర్, రమణ సాహు, వార్డ్ మెంబర్లు, గనగళ్ల వేంకట శ్రీనివాసరావు, వైశ్య రాజు సత్యానందరాజు తదితరులు పాల్గొన్నారు.

ఇదేమి ఖర్మ మనరాష్ట్రానికిలో మాజీ ఎమ్మెల్యే కూన

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా ఈరోజు సరుబుజ్జిలి మండలం టేలిగిపెంట పంచాయతీ పరిధిలో గ్రామాలను మాజీ ఎమ్మెల్యే టీడీపీ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షులు కున రవికుమార్ సందర్శించారు. ఇందులో భాగంగా రవికుమార్ ఇంటింటికి వెళ్లి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. పెరుగుతున్న కరెంటు బిల్లులు, గ్యాస్ ధరలు నిత్యావసర వస్తువులు ధరలతో జీవితాన్ని ముందుకు ఈడ్చలేకపుతున్నామని మహిళలు వాపోయారు. మీ అందరకు అన్నగా నేను ఉంటానని రవికుమార్ భరోసా ఇచ్చారు. అధికారంలోకి వస్తే ఫ్లెక్సీలపై వున్న ధాన్యం గిట్టుబాటు ధరలను నిజంచేసి రైతు కళ్లలో ఆనందం చూడాలని ఉందని, రైతు కష్టాలు చూస్తుంటే కళ్ళు నీరు కారుతుందని, కడుపు మండుతుందన్నారు. రాష్ట్రంలో అరాచకపాలన కొనసుగుతుందని జగన్ ప్రభుత్వం గద్దె దింపేవరకు ప్రజలతో మమేకమై మీ తరుపున నేను పోరాటం చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో సరుబుజ్జిలి జడ్పీటీసీ అభ్యర్థి నందివాడ గోవింద మాట్లాడుతూ రాష్ట్రంలో రౌడీలు, గూండాలు రాజ్యమేలుతున్నారని టీడీపీ అధికారంలోకి వస్తే సామాన్య మహిళా కూడా ప్రశ్నించగలిగే స్థాయిలో ఉంటుందని, మహిళలకు డ్వాక్రా రంగాల ద్వారా వెలుగు సంగాల ద్వారా రుణాలు ఇప్పించి గర్వంగా తలెత్తుకునేలా చేసింది టీడీపీ ప్రభుత్వమన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు శివ్వాలసూర్యం, మండలంలోని టీడీపీ బృందం అంబలి రాంబాబు, పల్లి సురేష్ తల్లాడ సురేంద్ర, నందివాడ కృష్ణ, తెలుగు యువత సభ్యులు కే.కోటేశ్వరరావు, నుక ప్రభాకర్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

జగన్‌తోనే గ్రామాలకు అన్ని మౌలిక సదుపాయాలు : ఎంపీపీ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించటం జరుగుతుందని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు అన్నారు. వీరు మండలంలోగల రామేశ్వరం పంచాయతీలో మండల పరిషత్ నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమి పూజచేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఈ పంచాయతీలో ఇప్పటివరకు సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక ప్రజలు నానాఅవస్థలు పడుతున్నారని, ఇంటిముందే వాడుకనీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలతో పాటు దుర్గంధపు వెదజల్లుతుందని పంచాయతీ ప్రజలు తమవద్ద తెలియజేయటంతో మండల పరిషత్ నిధులతో డ్రైనేజీలు నిర్మిస్తున్నామని అయన తెలిపారు. త్వరలో అన్ని గ్రామాలకు సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించటం జరుగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. స్థానిక సర్పంచ్ బెలమర మహేష్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉన్న డ్రైనేజీ సమస్యపై యంపీపీ చొరవ చూపి పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్పీటీసి పంకు రాములక్ష్మి, మండల బూత్ కమిటీ ఇంచార్జ్ సింగుపురం వినోద్, వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్ట భారతీశ్రీనివాస్, రాము, పొన్నాన మోహన్, దుబ్బ సింహాచలం, వార్డు మెంబర్లు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున స్థానిక యువకులు, పెద్దలు మహిళలు పాల్గొన్నారు. అనంతరం గ్రామస్థులు ఎంపీపీ, జెడ్పీటీలను ఘనంగా సన్మానించారు.

104 ద్వారా 65 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-హిరమండలం : మండలకేంద్రమైన హిరమండలమ్ చిన్న కోరాడ పాఠశాలలో శనివారం 104 మొబైల్ వ్యాన్ ద్వారా 65 మందికి వైద్యధికారులు డా.సి హెచ్ సాయి గీత, డా. జి.శ్యామ్యూల్ వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా రోగులకు మధు మేహం, బిపి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఈఅవకాశం ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా జీవనం సాగించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఎన్ఎం రాంబాయి, ఆశ కార్యకర్తలు బి.కృష్ణ వేణి, ఎన్ పార్వతి, సిహేచ్ మాలతి, హెల్త్ విజిటర్ ధనలక్ష్మి, డిఈఓ టీ సీతారాం రాజ తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

స్పీకర్ తమ్మినేనికి గురండి సర్పంచ్ బోర ఫిర్యాదు



విశాలాంధ్ర-కొత్తూరు : మండలం గురండి గ్రామ బస్‌షెల్టర్ నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన శిలాఫలకంపై ప్రోటోకాల్ మేరకు తన పేరు ఉండాలి... కానీ లేదు... ఇందుకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు శనివారం ఓవినతిపత్రం సమర్పించారు. ప్రథమ పౌరుడుగానున్న నన్ను అవమానించారని ఆయన స్పీకర్ తమ్మినేనికి వివరించారు.

ఘనంగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు



విశాలాంధ్ర-కవిటి : భారత దేశంలోనే అత్యున్నత పదవిని పొందిన తొలి వ్యక్తి మన దేశ తొలి రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ అని ప్రధానోపాధ్యాయుడు దేవదాస్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని పెద్ద ఎర్రగోవింద పుట్టుగ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతి పుష్కరించుకొని ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యా యులు దేవదాస్ చేతులమీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రధానోపా ధ్యాయులు దేవదాసు మాట్లాడుతూ ఆయన ఒక గొప్ప గురువుగా, న్యాయవాదిగా, మంచి రచయితగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా ఇలా ఎన్నో సేవలను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

పోలీసులకు నిరసనగా ర్యాలీ

విశాలాంధ్ర-టెక్కలి: జనసేన కార్యాలయంపై దాడిచేసి నేటికీ 42 రోజులు గడుస్తున్నా టెక్కలి పోలీసులు దోషులపై ఎటువంటి చర్యలు తీసుకుపోవడంతో టెక్కలి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ కణితి కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కార్యాలయంపై దాడి జరిగి 42 రోజులు కావస్తుందని దీనిపై ఇంతవరకు చర్యలు తీసుకుపోవడంపై పోలీసుల విజ్ఞతకే వదిలేస్తున్నా మని నేటికీ కేసుపై ఎటువంటి పురోగతి సాధించ లేదని అధికారంలో ఉండే నాయకులే కార్యాల యంపై దాడులు చేయించారని తెలిసిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలియాపన చేస్తున్నారని, ఎల్లప్పుడు ఒకరే అధికారంలో ఉండరని పోలీసులు గుర్తుంచుకోవాలని హితువు పలికారు. ముందుగా స్థానిక అంబేద్కర్ జంక్షన్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ నుండి స్థానిక పోలీస్ స్టేషన్ వరకు భారీర్యాలీ నిర్వహించి. తమ కార్యాలయంపై దాడిచేసి నేటికి 42రోజులు గడుస్తున్నా కేసులు ఎటువంటి పురోగతి సాధించలేదని స్థానిక సీఐ చంద్రమౌళిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ నాలుగు మండలాల జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఉపాధి పనులపై శిక్షణ

విశాలాంధ్ర-కంచిలి: శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి సిబ్బందికి ఉపాధి పనులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో వేతనదారులందరికీ ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరికి కనీస వేతనం అందేలా చూడాలన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అందరికీ వంద రోజులు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇప్పిలి లోలాక్షి, మండలానికి చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సూర్య సేవలు స్ఫూర్తిదాయకం

-ఏపీ ఎన్జీఓ సంఘ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం కలెక్టరేట్: దాడీ హెల్పింగ్ ఫౌండేషన్ ద్వారా ప్రభాస్ సూర్య చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ఏపీ ఎన్జీఓ సంఘ రాష్ట్ర సహాధ్యక్షులు చౌదరి పురుషోత్తం నాయుడు కొనియాడారు. స్థానిక చైతన్య జూనియర్ కళాశాల ఆవరణలో డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత అంబులెన్సు సేవలను లయన్స్ క్లబ్ చైర్మన్ నటుకుల మోహన్ తో కలసి శనివారం పురుషోత్తం నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభాస్ అభిమానిగా డాడీ హెల్పింగ్ ఫౌండేషన్ ద్వారా ఉచిత అంబులెన్సు, ఫ్రీజర్ బాక్స్, వంటి వాటితో పాటు నేటికీ సుమారు 700 రోజులుగా ప్రతిరోజూ పేదలకు భోజనాలు అందించడం అభినందనీయం అన్నారు. ముఖ్యంగా కరోనా విపత్కర పరిస్థితుల్లో వారు చేసిన సేవలు వెలకట్టలేనివని ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళాశాల ప్రతినిధులు రౌతు శ్రీనివాస రావు, కిరణ్, సంపత్, వి టి నాయుడు, ప్రపంచ మానవ హక్కుల సంఘం శ్రీకాకుళం జిల్లా మీడియా చైర్మన్ రౌతు సూర్యనారాయణ, జేసీఐ అధ్యక్షుడు హరికృష్ణ ప్రసాద్, డాడీ హెల్పింగ్ ఫౌండేష, ప్రతినిధులు అప్పారావు, దయ, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన ఎంపీ



విశాలాంధ్ర-జలుమూరు : మండలం లింగాలపాడు గ్రామానికి చెందిన వాన వామనమూర్తి అన్నయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రీకాకుళం పార్లమెంటు సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆయన్ని శుక్రవారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు

మృణ్మయ పాత్రల తయారీ వృత్తులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-బూర్జ: ఆమదాలవలస నియోజకవర్గంలోని మండాది గ్రామంలో నివసిస్తున్న మృణ్మయపాత్ర వృత్తులను ఆదుకోవాలని జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు కోరుకొండ మల్లేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండాది గ్రామంలో జనసేన పార్టీ నాయకులు కొత్తకోట నాగేంద్ర, కోరుకొండ మల్లేశ్వరావు, యంపీటీసీ విక్రమ్ ఆధ్వర్యంలో ముప్పై మూడవ రోజు జనంతో జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గడప గడపకూ వెళ్లి సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరించారు. ప్రధానంగా మండాది గ్రామంలో మృణ్మయపాత్ర కళాకారులు అధికంగా ఉన్నారని, పూర్వీకుల నుండి అనాదిగా మట్టి పాత్రల తయారీనే వృత్తిగా నమ్ముకుని బ్రతుకుతున్నారని, నేడు ఆ కళారంగం క్షీణించి ఎటువంటి ఆదాయంలేక బ్రతుకులు చిన్నాభిన్నమయ్యాయని తెలిపారు. వీరిని ప్రభుత్వం ఆదుకుని ఉపాధి కల్పించాలని జనసేన పార్టీ తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, నాయుడు, పృధ్వీ, కిరణ్, జయరామ్, వీరు, మహేష్, రుద్ర, ప్రదీప్, అనిల్, వినోద్, సాయి, మోహన్, పార్టీ కార్యకర్తలు, మండాది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అధిక అక్షరాస్యతపై అవగాహన



విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండలం బొబ్బిలిపేట గ్రామం లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు యూనియన్ బ్యాంక్‌వారి సౌజన్యంతో ఎస్ఎస్‌టి వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ మోసాలు కొరకు టోల్ ఫ్రీ :1930, రిజర్వ్ బ్యాంక్-ఇంటిగ్రేటెడ్ అంబడ్స్ మన్ టోల్ ఫ్రీ: 14448 ఫోన్ చేసి పిర్యాదు చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమాన్ని ఆమదాలవలస సి ఎఫ్ ఎల్ సిబ్బంది రామారావు, సిహెచ్. వెంకటేష్ (చిన్నూ)నిర్వహించారు. డిజిటల్ మనీ ట్రాన్సాక్షన్‌పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సైబర్ నేరగాల్లు నుంచి అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పేట గ్రామస్తులు, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు కిరణ్



విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: సమాజంలో జీవిస్తున్న అందరూ సమానమేనని, మీరు దివ్యంగులు కాదు సకలాంగులని శ్రీకాకుళం జిల్లా విభిన్న ప్రతిబావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల శాఖ సహాయ సంచాలకులు ఎం.కిరణ్‌కుమార్ అన్నారు. శనివారం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు, లయన్స్ క్లబ్ సెంట్రల్ శ్రీకాకుళం సంయుక్త నిర్వహణలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్స్, లయన్స్ ప్రతినిధులు సౌజన్యంతో సేకరించిన నగదు, వస్తువులు ఆరుగురు నిరుపేద వికలాంగులకు అందజేశారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎంపిక చేసిన విభిన్న ప్రతిభావంతులను ఘనంగా సన్మానించారు. అనంతరం సహాయ సంచాలకులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో కోటి రూపాయల విలువ కలిగిన ఉపకరణాలు, రుణాలు అందజేస్తున్నామని అన్నారు. త్వరలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ నియామ కాలకు సంబంధించి స్పెషల్ రిక్రూట్మెంట్ డ్రైవ్ ఏర్పాటుచేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని అన్నారు. ఇప్పటివరకు ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ ఇటీవల చేపట్టామన్నారు. అర్హులైన వికలాంగులకు లాప్ టాప్స్, టచ్ ఫోన్లు, చంక కర్రలు, శ్రవణ యంత్రాలు, మూడు చక్రాల సైకిళ్ళు, వీల్ చైర్స్, అంధుల చేతికర్రలు సరఫరా చేస్తున్నామని అన్నారు. విభిన్న ప్రతిభావంతుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించే పనులు చేపట్టిన వాకర్స్ సంస్థలు, లయన్స్ క్లబ్ సేవలు మరువరాని వని కిరణ్ కొనియాడారు. స్టార్ వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు హరికా ప్రసాద్, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ పి.జి.గుప్తా, లయన్స్ క్లబ్ మాజీ చైర్మన్ డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, మాజీ గవర్నర్లు జి.ఇందిరాప్రసాద్, గుడ్ల సత్యనారాయణ, ఇంటాక్ కో కన్వీనర్ వావిలపల్లి జగన్నాధనాయుడు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు బి.వి.రవిశంకర్, బి.దేవీప్రసాద్, గజల్స్ వాసుదేవ్, గోలీ సంతోష్, నల్లబాటి కృష్ణమూర్తి, బొడ్డేపల్లి ప్రసాదరావు, మోనంగి రవి, వూన్న నాగభూషన్ రావు, డాక్టర్ మాదిన ప్రసాదరావు, వంశధార రిటైర్డ్ ఎస్.ఈ.పి. రంగారావు, కిల్లారి రవి, ఎం.మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు



విశాలాంధ్ర -కంచిలి: మండలంలోని పెద్ద శ్రీరాంపురం గ్రామానికి ఈ నెల 9వ తేదీ నుంచి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించ పడుతుందని స్థానిక సర్పంచ్ బల్లెడ సుమన్ తెలిపారు. శనివారం గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశానికి పలాస ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్ తో పాటు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుమన్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో తాము పడుతున్న ఇబ్బందులను అధికారులకు తెలియజేశారు. ప్రతిరోజు ఈ ప్రాంతం నుంచి వందల సంఖ్యలో ప్రయాణికులు పరిసర పట్టణాలకు వెళుతుంటారని తెలిపారు. రహదారులు సౌకర్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ సేవలు లేకపోవడం వల్ల ఇబ్బందులు తప్పడం లేదన్నారు. దీనికి స్పందించిన అధికారులు ఈనెల 9వ తేదీ నుంచి పెద్ద శ్రీరాంపురం మీదుగా ఆర్టీసీ సర్వీసులు నడిపేందుకు హామీ ఇచ్చారు. దీనిపై గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ సంతోష్ కుమార్, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ ఎన్వి రావు, గ్రామ పెద్దలు టి తిరుపతిరావు, మాదిన క్రాంతి కుమార్, ఆర్ ఎండయ్య, ఎం మోహన్రావు, ఎల్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫెన్సింగ్ జిల్లా స్థాయి పోటీలు

విశాలాంధ్ర-అరసవల్లి: నగరంలో గల టౌన్ హాల్ వేదికగా శనివారం జిల్లా స్థాయిలో ఫెన్సింగ్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలను పక్కా ఏర్పాట్ల నడుమ నిర్వహించారు. అండర్ 14, అండర్ 17 అండర్ 20తో పాటు సీనియర్ విభాగాలలో బాలబాలికలకు వేర్వేరుగా నిర్వహించిన ఈ పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి నౌపడ విజయ్ కుమార్, జిఎస్ వి జ్యూయలర్స్ అధినేత బోయిన పృథ్వీ, సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ వర్మలు జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వైశ్యరాజు మోహన్ ఇతర ప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన బాలికలు, బాలురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాకి చెందిన ఫెన్సింగ్ క్రీడాకారులు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీలలో కూడా రాణించి జిల్లా పేరు ప్రతిష్టలను ఇనుమడింప జేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో క్రీడాకారులకు కొదవ లేదని, వారికి అవసరమైన శిక్షణలను ఇచ్చే శిక్షకులు జిల్లాలో ఉన్నారన్నారు. క్రీడాకారులు శిక్షణలను అందిపుచ్చుకుని క్రీడా పోటీలలో రాణించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా జిఎస్వి జ్యూయలర్స్ అధినేత బోయిన పృథ్వీ మాట్లాడుతూ ఫెన్సింగ్ క్రీడకు ఇటీవల బాగా ఆదరణ పెరుగుతుందన్నారు. అనేక మంది బాలబాలికలు ఈ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపిస్తుండడమే అందుకు నిదర్శన మన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 5,6 తేదిలలో కాకినాడలో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా ఎన్.ఐ.ఎస్ కోచ్ జోగిపాటి వంశీ వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వైశ్యరాజు మోహన్, ఈ పోటీలలో జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్సహాయ కార్యదర్శి భవానీ, ప్రతినిధులు సంపతిరావు నాయుడు, గురుగుబెల్లి ప్రసాదరావు, టంకాల కృష్ణ న్యూట్రిషన్ కోచ్ నాగరాజు, తైక్వాండో గౌతమ్, తైక్వాండో నవీన్ తదితరులంతా కూడా పాల్గొన్నారు.

ప్రమాదాలకు కారణమవుతున్న బిటి రహదారి

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని మడపాం-ముషిడిగట్టు వరకూ నిర్మాణం చేసిన బి.టి. రహదారి పలు ప్రమాదాలకు కారణమవుతోంది. బుచ్చిపేట, చేనులవలస, లుకులాం ఇసుక ర్యాంపుల నుండి భారీ మొత్తంలో ఇసుక తీసుకువెళ్ళే లారీలతో గోతులమయమైన ఈ రహదారిని రహదారులు, భవనాల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా బి.టి.రహదారి నిర్మాణం చేపట్టారు. అయితే రహదారికి ఇరువైపులా మట్టిని వేయకపోవటంతో రాత్రి వేళ్ళల్లో రహదారిపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు రహదారి అంచు ఎత్తుగా వున్న కారణంగా పలు ప్రమాదాలకు గురౌతున్నారు. ఈ విషయమై సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని పై గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలుపై శ్రద్ధ వహించండి

ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రైతులు వద్ద ధాన్యం కొనుగోలుపై సంబంధించిన అధికారు లతో పాటు, భాద్యులు అయిన సిబ్బంది శ్రద్ధ వహించాలని జిల్లా మత్యశాఖ జాయింట్ డైరెక్టర్, సంతబొమ్మాళి మండలం ప్రత్యేకాధి కారి శ్రీనివాసరావు అన్నారు. శనివారం సంత బొమ్మాళిలో వ్యవసాయ శాఖ, రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఇప్పటికే వరిచేలు కోత ప్రారంభిం చారని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే, డబ్బులు ఆయా రైతులు ఖాతాలకు జమ చేసే ప్రక్రియ చేయాలని అన్నారు. అనంతరం బి ఎల్ ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పా రావు, ఎంపిడిఓ జి.ఉమాసుందరి, తహశీల్దార్ చాలమయ్య, అధికారులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలకు మౌలిక వసతులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : జగనన్న కాలనీల లో ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అన్ని వసతులు కల్పించటం జరుగుతుందని స్థానిక తహసీల్దార్ జామి ఈశ్వరమ్మ, ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్, మండల ప్రత్యేకాధికారి మంద లోకనాథంలు అన్నారు. వీరు శనివారం మండలం లోగల కురుడు, కిష్టుపురం పంచాయతీలలోగల జగనన్న కాలనీలను పరిశీలించారు. లబ్ధిదారులు వేగంగా ఇల్లు నిర్మాణాలు చేపట్టాలని సూచిం చారు. ఏసమస్య ఉన్న తమకు తెలియజేయాల న్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పాపి నాయుడు, విద్యుత్‌శాఖ ఏఈ సురేష్, ఏపీఎం జి. హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర-కొత్తూరు : మండల భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఎంపీపీ సవర సావిత్రి, వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాద్‌రావు .ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన దివ్యాంగుల అటల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. సమాజం సహకరిస్తే దివ్యాంగులు ఎవరికీ తీసిపోరన్నారు. మానసిక దివ్యాంగులపట్ల మానవత్వం చూపించాలి. కుటుంబసభ్యులతో పాటు సమాజం సానుకూల దృక్పథంతో మెలగాలని ఈసందర్భంగా మాట్లాడిన వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ఆటల పోటీల విజేతలుగా నిలిచినవారికి తగు బహుమతులను స్థానిక క్లాస్-2 కాంట్రాక్టర్ పొగిరి అర్జున్ తనవంతు సహకారంగా సమకూర్చారు. బోజనాలను సత్యసాయి సేవా సామితి ఏర్పాటు చేసింది. పండ్లు దుప్పట్లను శ్రీరాజ్ శ్రీనివాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ శ్రీధర్ భవిత కేంద్రం బాద్యులు సీమల ఢిల్లీశ్వరరావు ఫిజియోతెరిపిస్టు శాంతి నిర్వహించారు.

సంతబొమ్మాళిలో : శరీరానికె వికలాంగత్వం

తప్ప,మనస్సు కి ఉండదని ఎంఇఓ జలుమూరు చిన్నవాడు అన్నారు. శనివారం స్థానిక భవిత కార్యాలయంలో వికలాంగులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికలాంగులుకు పోటీలు నిర్వహించటం వలన, మానసిక ఉల్లాసం పెరుగుతుందని, దీనివలన భవిష్యత్తులో వికలాంగత్వం నుంచి బయటపడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆనందరావు, లైబ్రరేరియన్ కె.కృష్ణారావులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆముదాలవలస : స్థానిక మండల వనరుల కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం ఎంఈఓ డి రామారావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామమూర్తి పాల్గొని మాట్లాడారు. ఇటువంటి దివ్యాంగుల చిన్నారులలో ప్రత్యేక నైపుణ్యాలు అంతర్గతంగా ఉంటాయని, వాటిని గుర్తించి బయటకు తీసుకొచ్చేలా విద్యా విధానాలు కొనసాగించాలని ఉపాధ్యాయులను కోరారు. విభిన్న ప్రతిభావంతులైన పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. రామారావు

మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు సరియైన బోధనోపకరణాలు ఉపయోగించాలని కోరారు. నెల్లూరుకు చెందినటువంటి సంస్థ ఇనిస్టిట్యూట్ ఫర్ ఎంప్లాయిమెంట్ పెరసన్స్ విత్ మల్టిపుల్ డిజేబులిటీ వారు అందించినటువంటి బోధనోపకరణాలను ఎంపీపీ ప్రతినిధి చేతుల మీదుగా అందించడం జరిగింది. తదుపరి ఆటల పోటీలలో గెలుపొందినటువంటి విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఆఫీస్ ఏవో మోహనరావు, ఏపిఎం కూర్మారావు, స్థానిక హెచ్ఎం కుమారస్వామి, సహిత ఉపాధ్యాయులు పూజారి శ్రీధర్, ఎస్ గోవిందరావు సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

క్లస్టర్ యూనిట్ ఇన్‌ఛార్జిలతో కలమట సమావేశం

విశాలాంధ్ర-కొత్తూరు : తెలుగుదేశం అధిష్టానం నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులక్రితం ప్రారంభమైన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే నిరసన కార్యక్రమానికి సంబంధించి శనివారం మాతల తన క్యాంప్ కార్యలయంలో పార్టీ క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలతో పాతపట్నం నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి, మాజీ ఎమ్మెల్యే కలమట వేంకటరమణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. గ్రామాల్లో 'ఇదేమి ఖర్మ' మన రాష్ట్రానికి అనే టీడీపి నిరాశ కార్యక్రమం విజయవంతానికి తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. వైసీపీ ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలు, నిత్యావసర సరుకుల అధిక ధరలను ,వైసీపీ నాయకులు అరచాకాలను ప్రజలు కు అర్థమయ్యేట ట్లు చెప్పాగలగాలి. అని మాజీ ఎమ్మెల్యే కలమట పార్టీ క్లస్టర్, యూనిట్ల ఇన్‌ఛార్జిలకు సూచనలిచ్చారు. ఈ సమేవేశంలో టీడీపి నాయకులు కూడా పాల్గొన్నారు.

డిగ్రీ ఉత్తీర్ణత సాధించినవారు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని స్థానిక తహసీల్ధార్ జామి ఈశ్వరమ్మ అన్నారు. అమె శనివారం మండలంలోగల కోటబొమ్మాళి పంచాయతీ సీతన్నపేట గ్రామంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ

వైయస్సార్ భరోసా పింఛన్ కానుక

విశాలాంధ్ర-జలుమూరు: వైఎస్సార్ భరోసా పింఛన్ కానుక పొందేందుకు జలుమూరు మండలంలో 718 మంది దరఖాస్తు చేసు కున్నారని జలుమూరు ఎంపీడీవో జీవీ రవికుమార్ శనివారం తెలిపారు. గతనెల 30న గడువు ముగిసినప్పటికీ 718 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. వీటిపై విచారణ చేసి జనవరినెల నుంచి పింఛన్ డబ్బులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. పింఛన్లపై విచారణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

వైసీపీ తుగ్లక్ పాలనలో ప్రజలకు ఇదేమి ఖర్మరా బాబోయ్

తాడివలసలో పసుపు దండు తమ్ముళ్ల ఘోష

విశాలాంధ్ర-పొందూరు : ముఖ్యమంత్రి జగన్రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ తుగ్లక్ పాలన, దాదా రౌడి గుండాల పాలనతో ప్రజలు ఇదేమి ఖర్మ రా బాబోయ్ అంటూ కడుపు మండి జనం సాపనార్థాలు పెడుతున్నారని జిల్లా టీడీపీ అధ్యక్షులు కూన రవికుమార్, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాలమేరకు మండలం తాడివలస గ్రామంలో శనివారం నిర్వహించిన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ మనెమ్మ. మండలపార్టీ అధ్యక్షులు సీహెచ్ రామ్మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలో ఇంటింటికి వెళ్ళి రాష్ట్రంలో తిరుగుతున్న అరాచకాలు, దౌర్జన్యాలు, పెరిగిన ధరలు, నిలిచిన అభివృద్ధి, ఉద్యోగాల కల్పన లో వైసీపీ ప్రభుత్వం విఫలం తదితర విషయాలపై గ్రామస్తులను అవగాహన పరిచారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు వైసీపీ పాలనకు వ్యతిరేఖంగా పెద్ద ఎత్తున నినా దాలు చేస్తారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రజలు ఇదేమి ఖర్మరా బాబూ అంటూ విసుక్కుంటున్నారని అన్నారు. సంక్షేమం పేరుతో చేసిన అప్పుతో రాష్ట్రం. ఆర్థికంగా కుదేలైపోయిందని అన్నారు. మద్యనిషేదమని చెప్పి భారీగా మద్యం రేట్లు పెం చి రాష్ట్రంలో పేదల రక్తాన్ని జగన్మోహనరెడ్డి పీల్చేస్తున్నారని ఆరోపించారు. ఫ్యాక్షన్భావజా లంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అరాచకాన్ని సృష్టిస్తున్నారన్నారు. మద్యం, మైనింగ్ ఇసుక కుంభకోణాలతో వైసీపీ అధినేత లక్షలకోట్లు అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. టీడీపీ హయాంలో వెయ్యి రూపాయలకు దొరికే ఇసుక ఇప్పుడు 6 వేలు పెట్టినా దొరకడం లేదని ఈ దోపిడీ సొమ్మంతా ఎక్కడకు వెళుతుందో ప్రజలు ఆలోచించా లని అన్నారు. విజనరీ నాయకుడు చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ విప్లవంతో యువతకు ఉద్యోగాలను విప్లవాన్ని తెచ్చిన చంద్రబాబు తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాష్ట్రప్రజలకు అర్థమైందని ఎప్పుడు ఎన్నికలు వచ్చి నా తెలుగుదేశం పార్టీకి అధికారం అప్పగించడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎం పీ రామ్మోహన్నాయుడు అన్నారు. వైసీపీ వైఫల్యాలను, దుర్మార్గాలను టీడీపీ శ్రేణులు ఇం టింటికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శు లు రామ్మోహన్, వి. మురళి, టీడీపీ పార్లమెంటుపార్టీ కార్యదర్శి సీపాన శ్రీ రంగ, జిల్లా తెలుగుయువత ప్రధానకార్యదర్శి బలగ శంకరబాస్కర్, నియోజకవర్గ బీసీ సెల్ ఆద్యకు లు చింతాడ వాసుదేవరావు, మాజీ ఏఎంసీ అధ్యక్షులు అన్నెపు రాము. పార్టీ మండల ఉ పాద్యక్షులు బాదాన గిరి, సర్పంచ్లు పైడి ప్రసాద్. భాస్కరరావు, ఎస్. మధు. శ్రీనివాస రావు, నాయకులు సుమారు 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ తప్పనిసరి : ఏపీఎం కూర్మా రావు

విశాలాంధ్ర-ఆమదాలవలస : స్వయం శక్తి సంఘాల్లో అర్హులైన మహిళలందరికీ ప్రభుత్వం మూడవ విడత వైయస్సార్ ఆసరా మొత్తాలను విడుదల చేసే నిమిత్తమై సంఘాల పనితీరు, పుస్తక నిర్వహణ తో పాటు సభ్య లందరి బయోమెట్రిక్ ను తీసుకుంటున్నట్లు వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. తొగరాం పంచాయతీ ఇసకలపేట సంఘాల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టు బడి గత రెండు విడతల మొత్తాలను సంఘాల ద్వారా సభ్యులకు చెల్లించిన విషయం మీకు అందరికీ తెలిసిందే, ప్రభుత్వం మీకు అందిస్తున్న ఆసరా మొత్తాలతోపాటు, మీ జీవనాపాదులను మెరుగుపరుచుకునే నిమిత్తం అవసరమైన ఆస్తులను కొనుగోలు చేసే నిమిత్తం కావలసిన అప్పులను కూడా మైక్రో క్రెడిట్ ప్లాన్ ప్రకారం, గ్రామ సంఘాల ద్వారా శ్రీనిధి రుణాలు ,బ్యాంకు లింకేజీలు, ఇవ్వనున్నట్లు తెలిపారు . సంఘ సభ్యులు ఐదు లక్షలలోపు రుణాలను గడువు దాటకుండా, బకాయిలు లేకుండా, చెల్లించిన అన్ని సంఘాలకు వైయస్సార్ సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల పథకాలను సద్వినియోగం చేసుకొని మీ మీ పిల్లలను చక్కగా చదివించుకోవాలని సూచించారు. ప్రభుత్వం మన పిల్లల చదువుల నిమిత్తం జగనన్న విద్యా కానుక ద్వారా పాఠ్య పుస్త కాలు ,నోట్ బుక్స్ ,యూనిఫాం, బెల్టు, బూట్లు, బ్యాగు తదితర పిల్లలకు అవసరమైన ఇంగ్లీష్ తెలుగు డిక్షనరీ తో పాటు పిల్లలను బడికి పంపిస్తున్న అర్హత గల ప్రతి తల్లికి అమ్మ ఒడి పథకాన్ని అమలు పరుస్తున్నట్లు తెలిపారు. మన పిల్లలు చదువుకుంటున్న పాఠశాలలకు మనబడి నాడు నేడు పథకం ద్వారా అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి, తోపాటు క్లస్టర్ కోఆర్డినేటర్ చందర్రావు, వివో ఏ.కుమారి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు కాదు ప్రతిభావంతులు : జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పి.విజయ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: సమాజంలో సాధారణ పౌరుల కంటే దివ్యంగులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, మీరే మాకు స్ఫూర్తి ప్రధాతలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ కొనియాడారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని శాసనమండలి, శాసనసభ సభ్యులు, జిల్లా కలెక్టర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా బెహరా మనో వికాస కేంద్రం విద్యార్థులు చేసిన వికలాంగుల పట్ల నిర్లక్ష్యం వద్దు లఘు నాటికను ఆద్యంతం తిలకించి, విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దివ్యంగులకు సమాన అవకాశాలు, హక్కులు కల్పించి వారందరిని సమాజాభివృద్ధిలో భాగం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నట్లు తెలిపారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుందన్నారు. దివ్యంగుల్లో దివ్యమైన శక్తి ఉంటుందని , ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లేవారు కేవలం దివ్యంగులు మాత్రమే నని అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ,వారిని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పిస్తూ నియామకాలు చేపడుతున్న సంగతిని ఆమె గుర్తుచేశారు. ఇటీవలే జిల్లా పరిషత్ తరపున ఇద్దరికి ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందించామని, వారిద్దరూ అంధత్వం కలిగిన వారని తెలిపారు. తొలుత అంత ర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆమె దివ్యంగులకు శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఇతరుల కంటే తక్కువేమీకాదని, ఇటీవల జరిగిన అంతర్జాతీయ దివ్యంగుల క్రీడలలో గెలుపొందిన విజేతలే ఇందుకు నిదర్శనమన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ ఒక సంకేతా నికి గుర్తుగా దివ్యంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్లు చెప్పారు. గతంలో ఫిజికల్ హ్యాండి కేప్డ్ అనేవారని, తదుపరి విభిన్న ప్రతిభావంతులుగా ప్రభుత్వం గుర్తించిందని, ప్రస్తుతం

దివ్యంగులు అని పిలుస్తున్నారన్నారు. దివ్యంగులు అంటే దివ్యమైన శక్తి వారిలో ఉందని అర్థం చేసుకోవచ్చన్నారు. ఇతరుల కంటే ప్రత్యేక మైన శక్తిప్రతిభ వారిలో ఖచ్చితంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 2022-23 సం.లో 18 మందికి ల్యాప్ టాపులు, ఎన్.హెచ్.ఎఫ్.డి.సి ద్వారా 27 మందికి రూ.87 లక్షల రుణాలు, రూ.45 లక్షల విలువ గల మూడు చక్రాల మోటార్ వాహనాలను 36 మందికి, నలుగురికి టచ్ ఫోన్లు, 10 మందికి ట్రై సైకిళ్లను పంపిణీచేశారు. అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు సురేష్ కుమార్, విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు ఎం.కిరణ్ కుమార్, డ్వామా పథక సంచాలకులు జి.వి.చిట్టిరాజు, జిల్లా పర్యాటక అధికారి ఎన్ నారాయణరావు, సెట్ శ్రీ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.వి.ప్రసాదరావు, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎన్. అనూరాధ, ఇతర అధికారులు, దివ్యంగులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ప్రయోజనమే సర్కార్ ఆశయం

దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ద్వారా దళారులకు చెక్

ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు లాభదాయకమైన ప్రయోజనం చేకూర్చటమే సర్కార్ అంతిమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం సరుబుజ్జిలి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అత్యంత పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టిందన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి రైతులు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి గారి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.దళారులు, మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకుండా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు నేరుగా తమ పండించిన పంటను విక్రయించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రైతులు తన పండించిన పంటను కనీసం మద్దతు ధరకు తక్కువగా అమ్ముకోవాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వమే కనీస మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం సాధారణ రకం క్వింటాకు 2040 రూపాయలుగాను, గ్రేడ్ ఏరకం 2060 రూపాయలుగాను, ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని,రైతులు మద్దతు ధర పొందుటకు కావలసిన నాణ్యత ప్రమాణాలను పాటించి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 21 రోజులలోపు వారి ఖాతాల్లో డబ్బులు నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జగనన్న భూ యాజమాన్య,రీ సర్వేలో భాగంగా హక్కుదారు పట్టాలను స్పీకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కే వి జి సత్యనారాయణ జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బెవర మల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కోయిలపు చంద్ర శేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ డైరెక్టర్ ఎద్ల ఈశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బద్రి రామారావు మరియు వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు